# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 281 పేజీలు - 6 ఆదివారం 01 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## వికసిత భారత్ దిశగా అడుగులు : మోడీ

**మరో మూడు వందే భారత్ రైళ్లు ప్రారంభం**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు31:** వికసిత భారత్ దిశగా తమ ప్రభుత్వం అడుగులేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న అనేక అంశాలను పరిష్కరిస్తూ రైల్వేలు ముందడుగు వేస్తున్నాయని ఆయన చెప్పారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మూడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళను శనివారం ఆయన ప్రారంభించారు. మీరట్-లక్నో, మదురై-బెంగళూరు, చెన్నై, నాగర్‌కోయిల్‌ల మధ్య ఈ మూడు రైళ్లు ప్రయాణిస్తాయి. వికసిత భారత్‌కు ఆధునిక రైళ్ల వ్యవస్థ బలమైన మూల స్తంభం వంటిదని మోడీ అన్నారు. దక్షిణ భారతదేశంలో అపారమైన ప్రతిభ, అద్భుతమైన అవకాశాలు వున్నాయన్నారు. తమిళనాడుతో పాటూ మొత్తంగా దక్షిణ భారతాన్ని అభివృద్ధిపరచడం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని మోడీ చెప్పారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

- తక్షణ సహాయ చర్యలు చేపట్టండి
- సీఎస్, డీజీపీలను ఆదేశించిన ముఖ్యమంత్రి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు31:** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భారీ వర్షాల పరిస్థితులపై ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడారు. ముఖ్యంగా మున్సిపల్, విద్యుత్, వైద్యారోగ్య, రెవెన్యూ శాఖల యంత్రాంగం మరింత చురుకుగా వ్యవహరించేలా చూడాలని సీఎస్‌కు సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సహాయక శిబిరాలకు తరలించాలన్నారు. రిజర్వాయర్ల గేట్లు ఎత్తుతున్న క్రమంలో ప్రాజెక్టుల దిగువ ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు.

వివరాలు 2లో

## హర్యానా ఎన్నికల తేదీల్లో మార్పు

**అక్టోబర్ 1నుంచి 5కి మార్చిన ఇసి**

**కౌంటింగ్ 4కు బదులు 8న చేపడతామని వెల్లడి**




## రామగుండంలో రూ. 8 వేల కోట్లతో విద్యుత్ ప్లాంట్

- రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం... అర్హులందరికీ రుణమాఫీ చేస్తాం..
- పవర్ సర్ ప్లస్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం
- రూ. 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు
- ప్రతి నియోజకవర్గంలో నాలెడ్జ్ సెంటర్
- కెసిఆర్ ఏం ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తావు
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/పెద్దపల్లి,ఆగస్టు31:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా రామగుండంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్లపాటు దుర్మార్గపు ప్రభుత్వం రాజ్యమేలిందన్నారు. గత డిసెంబర్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇందిరమ్మ రాజ్యం నిర్మించే దిశగా పనిచేస్తున్నామన్నారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా రామగుండంలో ఎనిమిది వేల కోట్ల రూపాయలతో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన కేంద్రాన్ని త్వరలో మంజూరు చేస్తామన్నారు. 24 గంటల పాటు విద్యుత్ ఉత్పాదన జరిపి రాబోయే 10 ఏళ్లలో తెలంగాణను సర్ప్లస్ పవర్ రాష్ట్రంగా తీర్చిదిద్ది ఇతర రాష్ట్రాలకు విద్యుత్తును అమ్మే విధంగా తయారు చేస్తామన్నారు.ఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి వారి టికెట్ల కోసం ఇప్పటికే ఆర్టీసీకి 2500 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్నామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షల రూ.లకు పెంచామని,

వివరాలు 2లో

## తెలంగాణలో అల్పపీడన ప్రభావం

**పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ**




## పేదలకు విద్యను దూరం చేస్తున్నారు

- 1,864 ప్రభుత్వ పాఠశాలలు మూసేసే కుట్ర
- కెటిఆర్, కొప్పుల విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు31:** తెలంగాణలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యస్తం చేసిందని బీఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక విద్యార్థులు లేరంటూ 1,864 ప్రభుత్వ పాఠశాలలు మూసేసే కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల నియామకం, మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన ఆహారం అందించటంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ప్రమాదం అంచున ప్రభుత్వ విద్య ఉందని చెప్పుకొచ్చారు. ఇలాంటి పరిస్థితులు మంచివి కావని హితవుపలికారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని

వివరాలు 2లో

## హైడ్రా దూకుడు....



**- ఆరుగురు అధికారులపై కేసులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు31:** హైడ్రా సిఫార్సుతో అధికారులపై సైబరాబాద్ సిపి కేసులు నమోదు చేశారు. చెరువుల్లో కట్టడాలకు అనుమతులిచ్చిన ఆరుగురు అధికారులపై కేసులు నమోదు చేశామని పోలీసులు వెల్లడించారు. సైబరాబాద్ ఇఒడబ్ల్యు వింగ్‌లో సిపి అవినాష్ మహంతి కేసులు నమోదు చేశారు. నిజాంపేట మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, చందానగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుదామ్ష్, బాచుపల్లి ఎంఆర్ఒ పూల్ సింగ్, మేడ్చల్-మల్కాజ్‌గిరి ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్ఎండిఎ అసిస్టెంట్ ప్లానిం గ్ ఆఫీసర్ సుధీర్‌కుమార్, హెచ్ఎండిఎ సిటీ ప్లానర్ రాజ్‌కుమార్‌లపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైడ్రా సిఫార్సు మేరకు ఎఫ్ టిఎల్ లో అనుమతులు ఇచ్చిన ఆరుగురు అధికారులపై కేసులు నమోదు చేశామని పోలీసులు వివరించారు.

# హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే : రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు31:** తెలంగాణలో బౌద్ధ పర్యాటక స్థలాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని హుసేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే నిర్మిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి తెలిపారు. దాంతో పాటు నల్లగొండలోని నాగార్జున సాగర్‌లో ఉన్న బుద్ధవనంలో అంతర్జాతీయ మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని, బ్యాక్ వాటర్ వరకు బోటింగ్‌ను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నది. వీటితోపాటు ఫణిగిరి, నేలకొండపల్లి టూరిజం సర్క్యూట్, హైదరాబాద్ హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. హైదరాబాద్ - నాగార్జునసాగర్ మధ్య నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి ప్రతిపాదన తీసుకొచ్చిన తెలుస్తున్నది.

## ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

**- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**తొలి అక్షరం/నిజామాబాద్,ఆగస్ట్31:** ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని, ప్రతీ రైతుకు రుణమాఫీ చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలం లోని కోస్లీ గోదావరి నది వద్ద అల్లీసాగర్ పంపులను స్టార్ట్ చేసి మాట్లాడారు. ఒక సిస్టం ప్రకారం రుణమాఫీ చేస్తారని, కొన్ని సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని వారి కోసం సర్వే చేపట్టామన్నారు. గోదావరిలో నీరు తక్కువగా ఉనందున్న నీటిని పొదుపుగా వాడుకోవాలని, చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందన్, కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు గడుగు గంగాధర్, పార్టీ మండల నాయకులు ఇరిగేషన్ ఆఫీసర్స్ పాల్గొన్నారు. మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉందంటూ సెక్రటరీపై మండిపడ్డారు. మోడల్ స్కూల్ కు వెళ్లేందుకు కెనాల్ పై నిర్మించనున్న బిడ్జికి భూమి పూజ చేశారు.

## బార్లు పబ్బుల్లో ఆకస్మిక తనిఖీలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు31:** హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో శుక్రవారం అర్ధరాత్రి పబ్బులు, బార్లలో దాడులు చేశారు. తెలంగాణ నార్కొటిక్ బ్యూరో, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా 25 పబ్బుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 107 మందికి డ్రగ్ డిటెక్షన్ కిట్లతో పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధరణ అయింది. శుక్రవారం రాత్రి 11 గంటల నుండి ఒంటి గంట వరకు తనిఖీలు కొనసాగాయి. మరోచోట గంజాయి పరీక్షల్లో ఇద్దరికి పాజిటివ్‌గా నిర్ధరణ అయింది. రంగారెడ్డి జిల్లాలోని బార్లలో మరో ముగ్గురు వ్యక్తులకు పాజిటివ్‌గా తేలింది. ఈ దాడులకు సంబంధించి తెలంగాణ నార్కొటిక్ బ్యూరో పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

## జూరాల జలాశయానికి వరద ప్రవాహం

**తొలి అక్షరం/జోగులాంబగద్వాల,ఆగస్ట్31:** రాష్ట్రంలో మళ్లీ వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. జూరాల జలాశయానికి కూడా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు 45 గేట్ల ద్వారా 3.26 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2.20 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు నారాయణ పేట జిల్లా మక్తల్ మండలంలోని చిటెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు వరద పోటెత్తింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు 2400 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో తిమ్మాజిపేటలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, నాగర్‌కర్నూల్‌లో 8 సెం.మీ., అచ్చంపేటలో 7 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయింది.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)



భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎస్ శాంతికుమారి డీజీపీ జితేందర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లు, కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# హర్యానా ఎన్నికల తేదీల్లో మార్పు

**- అక్టోబర్ 1నుంచి 5కి మార్చిన ఇసి**

**- కౌంటింగ్ 4కు బదులు 8న చేపడతామని వెల్లడి**




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్31:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని భారత ఎన్నికల కమిషన్ శనివారంనాడు సవరించింది. ముందస్తు షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 1న జరగాల్సిన పోలింగ్ తేదీని అక్టోబర్ 5వ తేదీకి మార్చింది. దీనితో పాటు జమ్మూకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను లెక్కించే తేదీని కూడా అక్టోబర్ 4 నుంచి అక్టోబర్ 8వ తేదీకి మార్చింది. బిష్ణోయ్ కమ్యూనిటీ ఓటింగ్ హక్కులను, శతాబ్దాలుగా వారు అనుసరిస్తున్న అసోజ్ అమావాస్య ఫెస్టివల్ సెలబ్రేషన్లను పరిగణనలోకి తీసుకుని ఎన్నికల తేదీని సవరించినట్టు ఎన్నికల కమిషన్ తెలిపింది. అక్టోబర్ 1వ తేదీ పోలింగ్‌ను రీషెడ్యూల్ చేయాల్సిందిగా ఆల్ ఇండియా బిష్ణోయ్ మహాసభ, బికనీర్ (రాజస్థాన్) జాతీయ అధ్యక్షుడు తమకు లేఖ రాసినట్టు తెలిపింది. ఈ ఏడాది బిష్ణోయ్ కమ్యూనిటీ ఫెస్టివల్ అక్టోబర్ 2న జరుగనుందని, ఇందుకోసం సిర్సా, ఫతేబాద్, హిసార్‌లోని వేలాది కుటుంబాలు రాజస్థాన్ వెళ్తారని, అక్టోబర్ 1న ఎన్నికలైనందున వారు తమ ఓటింగ్ హక్కును వినియోగించుకోలేరని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసీ తాజా నిర్ణయం తీసుకున్నట్ట పేర్కొంది. గతంలో కూడా వివిధ కమ్యూనిటీల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ తేదీలను ఈసీ సవరించినట్టు వివరించింది.

# రామగుండంలో రూ. 8 వేల కోట్లతో విద్యుత్ ప్లాంట్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో నాలుగు లక్షల 50వేల డబుల్ బెడ్ రూమ్ గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రతి నియోజకవర్గంలో 3500 డబుల్ బెడ్రూం లు నిర్మించి అర్హులైన నిరుపేదలకు అందిస్తామన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పాలించిన లక్ష రూపాయల రుణమాఫీ రైతులకు చేయలేకపోయిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే రెండు లక్షల రుణమాఫీ చేసి చూపామన్నారు. ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ కోసం ప్రభుత్వం రైతుల ఖాతాల్లో వేసిందన్నారు. సాంకేతిక కారణాల వల్ల ఎవరైనా రైతులకు రుణమాఫీ జరగకపోతే సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేస్తే వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు. ప్రతి ఏడాది మహిళలకు 20వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు, ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు.గత ప్రభుత్వం రెసిడెన్షియల్ కళాశాలలకు గత ఏడాది మూడు కోట్ల రూపాయలను మాత్రమే వెచ్చించిందని, తమ ప్రభుత్వం ఈ ఏడాది కోసం ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నెరవేరుస్తుంటే పదేళ్లపాటు ప్రజలను మోసగించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి ప్రజల్లోకి వస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఉచిత ప్రయాణం వద్దని ప్రజలకు చెబుతారా లేదా రెండు లక్షల రుణమాఫీ వద్దని చెబుతారా అని ప్రశ్నించారు.బహిరంగ సభలో మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు మక్కాన్సింగ్, వినోద్, వివేక్, ప్రేమ్సాగర్ రావు, విజయ రమణారావు, లక్ష్మణ్ కుమార్ తోపాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## హెడ్‌క్వార్టర్స్‌ని విడిచి వెళ్లొద్దు.. నీటిపారుదలశాఖ అధికారులకు మంత్రి ఆదేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు31:** రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో అతిభారీ వర్షాపాతం నమోదైంది. రాగలరెండురోజులు అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో నీటిపారుదలశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, హెడ్‌క్వార్టర్స్‌ని విడిచి వెళ్లొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. నీటి పారుదలశాఖపై ఆయన సమీక్షించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను అధ్యయనం చేస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనుమతి లేకుండా ఇంజినీర్లు హెడ్ క్వార్టర్‌ని విడిచి వెళ్లొద్దన్నారు.ప్రతి ఒక్కరూ విధిగా హెడ్ క్వార్టర్‌లోనే ఉండాలని చెప్పారు. రెడ్ ఎలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో ఎవరూ సెలవులు పెట్టొద్దని ఆదేశించారు. ఎప్పటికప్పుడు రిజర్వాయర్లు, చెరువులను మానిటరింగ్ చేస్తుండాలని మంత్రి సూచించారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు నీటి స్థాయిలను పర్యవేక్షించాలని.. మరీ ముఖ్యంగా ఓవర్ ఫ్లోని నిరోధించేందుకు ఏట్లు, స్పిల్ వేల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించాలని.. ఎప్పటికప్పుడు డ్యామ్‌లు, కట్టలు, కెనాల్‌లను తనిఖీలు చేయాలన్నారు. ప్రమాదం పొంచి ఉందన్న ప్రాంతంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతకు మించి రైల్వే ఎఫెక్టెడ్ చెరువులపై మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో నీటి పారుదలశాఖ ఇంజినీర్లు వేగంగా స్పందించాలని.. విపత్తులు సంభవిస్తే స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి ఆదేశించారు.

## తెలంగాణ పిసిసి చీఫ్ ఫిక్స్... నేడే ప్రకటన!

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు31:** టిపిసిసి చీఫ్ పదవిపై నెలకొన్న ఉత్కంఠకు నేడు తెరపడనుంది. తెలంగాణ పిసిసి చీఫ్ ఎవరనేది నేడు తేలిపోనుంది. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ పిసిసి చీఫ్ పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. దాన్ని అధికారికంగా ప్రకటించడమే ఆలస్యం. తెలంగాణతో పాటు మూడు రాష్ట్రాలకు కొత్త పిసిసి చీఫ్‌లపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు పూర్తి చేసింది. మూడు రాష్ట్రాలను పిసిసి చీఫ్‌లను ఏఐసిసి ప్రకటించనుంది. నేటి సాయంత్రం లేదా రేపు ఉదయం మూడు రాష్ట్రాలకు కొత్త పిసిసి అధ్యక్షుల ప్రకటన వెలువడే అవకాశం ఉంది. తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ పేరు ఖరారు అయినట్లు సమాచారం. అలాగే పశ్చిమ బెంగాల్ పిసిసి చీఫ్‌గా దీపాదాస్ మున్సీ, కేరళ పిసిసి అధ్యక్షుడుగా కెసి. వేణుగోపాల్ పేరు ఖరారయినట్లు సమాచారం.



# పేదలకు విద్యను దూరం చేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

నియమించాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు విద్యావేత్తలు, మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో గురుకుల పాఠశాల వ్యవస్థను కనుమరుగు చేసే కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురుకుల పాఠశాలల్లో ఇప్పటివరకు 34మంది విద్యార్థులు చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. పేదపిల్లలు చనిపోతే కాంగ్రెస్ సర్కార్‌కు పట్టింపే లేదని ధ్వజమెత్తారు. పాలమాకులలో పిల్లలు కారం తిండి తినలేక రో÷–డడెక్కారని మండిపడ్డారు. ఇలాంటి ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని, గురుకులాల్లో మౌలిక సదుపాయాలపై రివ్యూ చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. గురుకులాల్లో నాణ్యమైన తిండి పెట్టడం లేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పిల్లలు చదువుతున్నారనే నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహించారు. సీఎం రేవంత్ రెడ్డి బడాయి మాటలు చెప్పడం తప్ప చేతలు మాత్రం లేవని ధ్వజమెత్తారు.

# తెలంగాణలో అల్పపీడన ప్రభావం

**- పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు31:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది. ఈ క్రమంలోనే వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మరో రెండురోజులు పలుజిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది.కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాలకు భారీ వర్షాలు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది.ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ ఉదయం నుంచి తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాపాతం నమోదైంది. కామారెడ్డి, ఖమ్మం, వరంగల్, భువనగిరి, నల్గొండ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. కామారెడ్డి జిల్లా బోమన్‌దేవిపల్లిలో 13.7 సెంటీమీటర్లు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం 12.7 సెంటీమీటర్ల వర్షం కురిసిందని టీఎస్‌డీపీఎస్ వివరించింది.

## వర్షాలు తగ్గే వరకు వైద్యారోగ్యశాఖకు నో హాలిడేస్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు31:** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. వర్షాలు తగ్గే వరకు వైద్యారోగ్యశాఖ డాక్టర్లు, ఇతర స్టాఫ్?కు సెలవులు ఇవ్వొద్దని డీఎంఈ, టీవీవీపీ కమిషనర్, డీహెచ్‌లను ఆదేశించారు.శనివారం ఆయన ఆరోగ్య శ్రీ ఆఫీస్ లో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డాక్టర్లు, స్టాఫ్ అందరూ హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, ప్రతి ఒక్కరూ డ్యూటీలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్(ఈడీడీ) దగ్గరగా ఉన్న గర్భిణులను ముందే హాస్పిటళ్లకు తరలించి, వెయిటింగ్ రూమ్స్ కేటాయించాలని ఆదేశించారు. గర్భిణీ, ఆమెతో వచ్చిన కుటుంబ సభ్యులకు భోజన వసతి కల్పించాలన్నారు. అన్ని ఏరియాల్లో అంబులెన్స్ సర్వీసులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రత్యేకంగా మెడిసిన్, టెస్టింగ్ కిట్లు స్టాక్ పెట్టుకోవాలన్నారు. పేషెంట్లకు అందించే ఆహారం, తాగునీరు విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.వర్షాలు తగ్గిన తర్వాత కూడా దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, ప్రస్తుతం తగ్గుముఖం పట్టిన జ్వరాలు మళ్లీ పెరిగే ప్రమాదం ఉందని మంత్రి హెచ్చరించారు. ఇందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను రెడీ చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూనే, దోమల నియంత్రణకు పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖ సహకారం తీసుకోవాలన్నారు. మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీల హాస్టళ్లలో స్టూడెంట్స్‌కు అందజేసే ఫుడ్ విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గురుకులాల్లో పిల్లలకు అందించే భోజనం విషయంలోనూ జాగ్రత్తలు పాటించేలా ఆయా శాఖల అధికారులకు మంత్రి సూచించారు. ఇక రాష్ట్రంలో ప్రస్తుతం డెంగీ పాజిటివ్ రేట్ 7 శాతం నుంచి 6 శాతానికి తగ్గినట్లు మంత్రి వెల్లడించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఉన్నతాధికారులంతా ఫీల్డ్ విజిట్ కు వెళ్తున్నారని, తనకు ఎప్పటికప్పుడు రిపోర్టు ఇవ్వాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. వ్యాధుల నియంత్రణకు వైద్యాధికారులంతా సమన్వయంతో వర్క్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సురేష్ బాబు

**- పాలకుర్తి అభివృద్ధికి యువత సహకారం చాలా అవసరం - హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు31:** పాలకుర్తి అభివృద్ధిలో యువకుల పాత్ర చాలా కీలకమని స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనుల్లో యువత భాగం కావాలని ఉద్దేశంతో విద్యార్థి నాయకుడు మాలోతూ సురేష్ బాబు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకోవడం జరిగింది. సురేష్ బాబు మాట్లాడుతూ...రాబోవు రోజుల్లో క్షేత్రస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుబి మోగించడం లో తన పాత్రను పోషిస్తానని అన్నారు.ఈ సందర్భంగా పార్టీల్లో చేర్చుకున్నందుకు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి కి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**- ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి**





**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు31:** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి ఇళ్లు పై రేకులు గాలికి లేచిపోయి ఆస్తి నష్టం వాటిల్లిందని సుమారు 10 కుటుంబాలు నిరాశ్రయులయ్యారని ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్ విజ్ఞప్తి చేసారు.ఇల్లు కూలిపోయిన వారిలో నూనె శంకర్, పులిశెరు జంపయ్య,ఊట్ల పోచమ్మ, రాసమల్ల బాలకృష్ణ,పొలిశెట్టి రమేష్,ఆకుతోట మల్లయ్య,ఎండి రజాక్,చాగంటి భిక్షపతి,మంద శ్రీకాంత్,సౌరవ్ శ్రీకాంత్, నిరాశ్రయులయ్యారని వారి ఇళ్లకు వెళ్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.స్థానిక తహసీల్దార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నివేదిక ఇవ్వాలన్నారు. అంబాల రవి,జక్క వెంకన్న, వీరన్న, భాస్కర్,పింగిలి రవీకర్ రెడ్డి,రాజు,సుధాకర్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడికి ఆర్థిక చేయూతనిచ్చి తోటి మిత్రులు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు31:** తొర్రూర్ పట్టణ కేంద్రాని కి చెందిన ఎండి అయుబ్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో విషయం తెలుసుకున్న 2003-2004 బ్యాచ్ పదో తరగతి తోటి మిత్రులు అందరూ కలిసి వారి స్నేహితడైన అయుబ్ కు ఓదార్పుతో పాటు ధైర్యం చెప్పి స్నేహితులు అందరూ కలిసి తమవంతుగా 10వేల 200 రూపాయలు అందించడం జరిగింది.ఈ సంద్భంగా తోటి స్నేహితులు మాట్లాడుతూ...ఏ విషయం లో అయిన మేము స్వచ్ఛందంగా ముందుకు వస్తాం అని అయుబ్ కు గుండె ధైర్యం ఉండే విధంగా సూచించడమైనది. ఈ కార్యక్రమంలో కొండ యాకన్న గౌడ్,గాట్ల భరత్, గుంటుక వెంకటేష్,బషిపంగు కృష్ణ,జెట్టి శ్రీనివాస్, గంధం శంకర్,పెద్దగాని నాగరాజు తదితరులు మిత్రులు అందరూ పాల్గొనడం జరిగింది.



# తాడిపత్రి పట్టణంలో ఉన్న అన్ని రోడ్ల సమస్యను పరిష్కరించండి

**- ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు**

**తొలి అక్షరం/ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), ఆగస్టు31:** తాడిపత్రి పట్టణంలో ఉన్న అన్ని రోడ్ల సమస్యను పరిష్కరించాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తాడిపత్రి పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి రైల్వే బ్రిడ్జి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఉన్న సీబీ రోడ్డు మీద పడిన గుంతలను మెగా ఇంజనీరింగ్ కంపెనీ వారి సహకారంతో శాశ్వత పరిష్కారం దిశగా కాంక్రీటు తో గుంతలను పూర్చడం అభినందనీయమని అన్నారు. తాడిపత్రి లో ఉన్న అన్ని రహదారులు కూడా పదిహేను,ఇరవై సంవత్సరాల కింద వేసినవెనని,దాదాపుగా రోడ్లు అన్నీ కూడా చాలా వరకు దెబ్బతిన్నాయని అన్నారు.కొత్త రోడ్లు వేయడమో లేదంటే సీబీ రోడ్డు లాగానే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి గుంతలను శాశ్వతంగా పూడ్చాలని కోరారు.స్థానిక ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని కోరుకుంటూ విజ్ఞప్తి చేసుకుంటున్నామని తెలియజేశారు.అలాగే టైలర్స్ కాలనీ మెయిన్, పుట్లూరు రోడ్డు ఇలా రోడ్డును జనవరి 1వ తేదీన గత వైసీపీ ప్రభుత్వం హయాంలో డ్రైనేజీ సమస్య ఉందని రోడ్డును పగలగొట్టడం జరిగిందని గుర్తుచేశారు.ఈ రోడ్డును అప్పుడు పగలగొట్టి నెల రోజు వరకు విడిచిపెట్టారనీ అన్నారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 2న ప్రస్తుత ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి రోడ్డును పరిశీలించి, డ్రైనేజ్ పైప్ లైన్ మరమత్తుల పనులను చేయించారనీ తెలిపారు. తాత్కాలికంగా పగలు కొట్టిన రోడ్డు పై అప్పుడు ఇసుక మేటలు వేసారనీ ఈ రోడ్డు పూర్తిస్థాయిలో నిర్మించక పోవడంతో కాలనీవాసులు తేలికపాటి వర్షాలు వచ్చినా నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.ఈ రహదారి గుంతలుగా మారి,ప్రయాణికులు,ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులను ఆదేశించి వెంటనే పట్టణంలో ఉన్న అన్ని రహదారుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే ను వేడుకుంటున్నట్లు తాడిపత్రి పట్టణ ప్రజలు,వివిధ కాలనీవాసులు కోరుకుంటున్నారని ఆయన తెలియజేశారు.



# ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చెందంగా మారిన అంగడి

**- మండల కేంద్రంలో అంగడిలో సౌకర్యాలు నిల్లు.. వసూళ్లు ఫుల్ - బురదలో ఇబ్బంది పడుతున్న వ్యాపారస్తులు, ప్రజలు,రైతులు - రహదారి వసూళ్లపై ఉన్న శ్రద్ధ అభివృద్ధి వసతులపై లేదు - పట్టించుకోని అధికారులు**

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు31:** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని అంగడి ప్రాంగణ మొత్తం బురదమయం అయిన సంఘటన మండల కేంద్రంలో ప్రతి శనివారం అంగడి నడుస్తుంది.ఈ అంగడి కారణంగా ప్రతి శనివారం రహదారుల పేరుతో 30వేల నుండి 40 వేలరూపాయల వరకు వసూలు అవుతాయని వ్యాపారస్తులు చెప్పుకొస్తున్నారు. అయినా కూడా అంగడి వాతావరణం పట్టించుకోకుండా శనివారం మాత్రమే రహదారుల పేరుతో అంగడి పాడిన కాంట్రాక్టర్లు వచ్చి డబ్బులు వసూలు చేసుకోనీ పోవడమే తప్ప ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం గమనర్హం.మేకలు,గొర్లు,పశువుల కూరగాయలతో పాటు వివిధ షాపులు అంగడి బాగా జరిగే అంగడిగా పేరుంది.కానీ ఇక్కడ అంగడి మాత్రం ఎక్కడ వేసిన





గొంగడి అక్కడే అన్న చెందంగా వున్నది.జిల్లాలో ఏ అంగట్లో లేని విధంగా రహదారి పన్నులు కొన్ని 60 రూపాయలు నుండి.వందల రూపాయలు వసూలు చేస్తున్నారని ప్రజలు చిరు వ్యాపారాలు ఆరోపిస్తున్నారు.రహదారి వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ సౌకర్యాల మీద లేదని అంగడికి వచ్చిన రైతులు వ్యాపారస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంగడికి వచ్చిన మేకలు గొర్రెలు పశువులకి కనీసం త్రాగునీటి సౌకర్యం కూడా లేదని,వర్షం వచ్చిన,ఎండ వచ్చిన నీడ సౌకర్యం లేకుండా పోయిందని,నీళ్ల తొట్టెలు అంగట్లో లేవు ఉన్నా కూడా నీళ్లు లేక నిరుపోయాంగ ఉన్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అందరికీ ఇబ్బందిగా ఉన్నటువంటి అంగడి ఇంత హీనంగా ఉన్నా కూడా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు అని ప్రజలు, రైతులు,వ్యాపారస్తులు చెప్పుకొస్తున్నారు.పలు సమస్యలపై స్థానిక విలేకరులు,రైతులు, తెలిపారు. వ్యాపారస్తులు ప్రశ్నించగా? ప్రతి విషయానికి మొఖం చాటేస్తూ%ా%చేతులు దులిపేస్తున్నారు తప్ప సమాధానం చెప్పడం లేదు అని అన్నారు.అంగట్లో వీధిలైట్లు లేక కొన్ని షాపులకు ఇబ్బందులు పడుతున్నారు.రోడ్లపై వ్యాపారస్తులు పలు కూరగాయల షాపులు పెట్టడం వల్ల పోయే రోడ్లపై వాహనదారులకు చాలా ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగడిని దేవస్థానం ఆవరణములకు మార్చాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# పట్టా బుక్కు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

**- ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ అమలు చేయాలి - కొర్రీలతో రుణమాఫీ సాగదీయడం రైతులను అవమానించే చర్య - సంపూర్ణంగా రుణమాఫీ అమలు చేయకపోతే భవిష్యత్తు ఉద్యమాలకు కార్యచరణ చుడుతాం**

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు31:** ప్రభుత్వం రాష్ట్రంలో 42 లక్షల రైతు కుటుంబాలకి 31 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి ప్రతీ రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని,ఎలాంటి షరతులు లేకుండా అట్టడుగునున్న రైతుకు రుణమాఫీ అందించాలని రైతు రుణమాఫీ రైతు భరోసా సాధించేవరకు రైతాంగం ఐక్య ఉద్యమాలు చేస్తామని సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన,కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల యాకుబ్ డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని రైతు భరోసా కల్పించాలని ఎలాంటి షరతులు లేకుండా సంపూర్ణంగా అమలు చేయాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గునిగంటి మోహన్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని సన్న చిన్న కారు రైతులందరికీ రుణమాఫీ అమలు చేస్తామని







చెప్పినమాట అసంపూర్తిగా అమలు చేసిందన్నారు.కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అందిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానల ప్రకారం తన చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలంటే అట్టడుగున ఉన్న రైతుకు రుణమాఫీ అందించాలని, రైతు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.సుమారు 60 శాతం మంది రైతులకు రుణమాఫీ అమలుకాలేదన్నారు.ఆ రుణమాఫీ కోసం కొందరికి రుణమాఫీ బ్యాంకులలో పడి అనేకమందికి పడకపోవడంతో గ్రామ సీమలో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారని చెప్పారు.తమకు రుణమాఫీ అమలవుతుందో కాదేమోనని ఆవేదన చెందుతున్నారని ఆయన చెప్పారు.కెవిపిఎస్ నాయకులు యాకూబ్ మాట్లాడుతూ...మండల కేంద్రంలో 50శాతం కూడా రుణమాఫీ జరగలేదని ప్రభుత్వంపై రైతులు హసహనంతో ఉన్నారని విమర్శించారు.సంబంధిత అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారిందని దుయ్యబట్టారు.ఆధార్ కార్డు నెంబర్లు,రేషన్ కార్డు నెంబర్లు తప్పుగా నమోదు చేయడం వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.కేంద్రంలో బిజెపి సర్కార్ రైతు మెడలో ఉరితాళ్ళు వేసే విదంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. పోరాడి రైతులు చట్టాలు రద్దు చేసుకున్నారని చెప్పారు.రైతాంగ వ్యతిరేక విధానాలపై సంఘటితంగా రాజకీయాలకతీతంగా ప్రజలు ఉద్యమించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని చిత్తశుద్ధితో నిలబెట్టుకోవాలన్నారు.అట్టడుగు రైతుకు రుణమాఫీ అందేంత వరకు రైతుల పక్షాన పోరాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్వన్ అందె మధు,మహేష్, పూర్ణచందర్, జానీ,మోతిలాల్,కళ్యాణ్,భద్రు తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి మండల ప్రజలకు జాగ్రత్తగా ఉండాలి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్**

**తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు31:** పర్వతగిరి ప్రజలకు మనవి రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణం శాఖ హెచ్చరికలు జారీ చేయడం జరిగింది.వర్షాల కారణంగా జరిగే ప్రమాదాలకు ప్రజలు గమనించి ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు.ఆయా గ్రామాల వారీగా గ్రామ పార్టీ అధ్యక్షులు వారితో పాటు గ్రామాల వారీగా ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాస్ నాయక్ అన్నారు.ముఖ్యంగా విద్యుత్ స్తంభాల దగ్గర ఎవరు నిలబడదని ఇనుప స్తంభాలకు ముట్టుకోవద్దని ప్రజలకు శ్రీనివాస్ నాయక్ సూచన చేశారు.గిరిజన సోదరులకు మనవి చేస్తా ఉన్న వర్షాలు పడుతున్న సమయంలో చేపల వేటగాని పంట పొలాల వద్దకు గాని బావులు మోటార్ల వద్ద గాని వెళ్ళవద్దని ఆయన సూచనలు చేశారు.ఏమన్నా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేని పక్షంలో నేరుగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి సమాచార ఇవ్వాలని శ్రీనివాస్ నాయక్ కోరారు.పూరి గుడిసెల్లో నివసించే వాళ్లను ప్రభుత్వ పాఠశాలలో గాని ప్రభుత్వ భవనాల్లో గాని తరలించే బాధ్యత అధికార యంత్రాంగం చేపడుతుందని ప్రభుత్వ అధికారులకు గ్రామంలో ఉన్న పార్టీ శ్రేణులు వారికి సహాయ సహకారాలు అందించాలని శ్రీనివాస్ నాయక్ కోరారు.



# గురుకుల పాఠశాల కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఆగస్టు31:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలను పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.గురుకుల హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. క్లాస్ రూములను సందర్శించి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్స్ ను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు.టాయిలెట్స్ లో మినిమం



మెయింటెనెన్స్ లేదని నిర్వాహకుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.డైనింగ్ హాల్,వంటగది,స్టోర్ రూమ్, ఆర్వో మినరల్ ప్లాంట్ ను పరిశీలించారు.సాయంత్రం విద్యార్థులకు పెట్టే భోజనాన్ని మధ్యాహ్నం సమయంలో ఎందుకు వండారు?అని ఎమ్మెల్యే ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు.హాస్టల్లో ఉద్యోగస్తుల మధ్య జరుగుతున్న గొడవలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఎవరిది తప్పైతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సానిటేషన్ టెండర్,ఫుడ్ టెండర్ లను రద్దు చేసి కొత్త



టెండర్లను నిర్వహించడానికి ఉన్నతాధికాలతో మాట్లాడుత అని అన్నారు.హాస్టల్లో ఉండే విద్యార్థులు తల్లిదండ్రులకు దూరంగా ఉంటారు కనుక ఉపాధ్యాయులు, ఉద్యోగులు విద్యార్థులను అసహ్యించుకోకుండా ప్రేమతో విద్యాబుద్ధులు నేర్పాలని హాస్టల్ నిర్వాహకులకు హితబోధ చేశారు.ఎమ్మెల్యే వెంట స్థానిక మండల నాయకులు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీలు





**తొలి అక్షరం/మానుకోట,ఆగస్టు31:** సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసరం శనివారం మహబూబాబాద్ లోని పలు ప్రైవేట్ హాస్పిటల్ నీ ప్రోగ్రాం అధికారులు సందర్శించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళిదర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ..... ప్రైవేట్ ఆసుపత్రులలో జ్వరాలు నమోదవుతున్న తీరు,అందులో ఎంతమందికి అడ్మిషన్ అవసరమవుతుందని,ప్లేట్లెట్ల సంఖ్య లక్షలోపు ఉన్నవారి వివరాలు అదేవిధంగా వ్యాధి నిర్ధారణ పరీక్షల తీరును సంబందిత అధికారులు సమీక్షించి పరిశీలించారు.ర్యాపిడ్ కిట్ లో పాజిటివ్ వచ్చినట్లయితే వారి నమూనాలను తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ కు పంపించాలని సూచించారు. అలాగే ప్రతిరోజు ఇన్ పేషెంట్ సదుపాయమున్న ఆసుపత్రుల యజమాన్యాలు నిర్ణీత ప్రొఫార్మాలో వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఆసుపత్రుల్లో అడ్మిషన్ లో ఉన్న పేషెంట్లను ప్రోగ్రాం అధికారుల బృందం పరిశీలించారు. రక్త పరీక్షల ఆసుపత్రులలో పరీక్షలకు సంబంధించిన ఫీజు వివరాలను,స్థానిక భాషలో ఆసుపత్రి ఆవరణలో అందరికీ కనిపించే విదముగా ప్రదర్శించాలన్నారు. హాస్పిటల్స్ కి వస్తున్న డాక్టర్ల కన్సల్టేషన్ వివరాలను అందరికీ కనపడే విధంగా,సూచిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.హాస్పిటల్ రిజిస్ట్రేషన్ లేని వారికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని ఆయన తెలిపారు.ఈ తనిఖీలో ప్రోగ్రాం అదికారి డాక్టర్ లక్ష్మీనారాయణ,హెల్త్ ఎడ్యుకేటర్స్,కె.వి రాజు, పురుషోత్తమ్,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి అక్షరం/మానుకోట,ఆగస్టు31:** గణేష్ ఉత్సవాలు నిమజ్జనం కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.శనివారం ఐడిఓసిలోని మినీ సమావేశ మందిరంలో గణేష్ ఉత్సవాలు నిమజ్జనం కార్యక్రమాలపై అదనపు కలెక్టర్లు(స్థానిక సంస్థలు,రెవెన్యూ)లెనిన్ వత్సల్ టోప్పో,డేవిడ్,సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ... ఈనెల 7వ తేదీన వినాయక చవితిని పురస్కరించుకొని గణేష్ ఉత్సవాల నిర్వహణ కొరకు విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పోలీస్,విద్యుత్ శాఖల ముందస్తు అనుమతులు పొందాలన్నారు.నవరాత్రులు కొనసాగే ఉత్సవాలలో ఎటువంటి అవాంతరాలు వాటిల్లకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాధ్యత వహించాలని వాలంటీర్లను నియమించు కోవాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు కాలువల వద్ద పరిరక్షణకు సిబ్బందికి



విధులు కేటాయించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.నిమజ్జనంలో గజ ఈత గాళ్లను మాత్రమే నియమించాలని మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు.పోలీస్ శాఖ క్రేన్ తోనే విగ్రహాలను నిమజ్జనం చేయించాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు.వైద్య శాఖ అధికారులు శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.వినాయక ఉత్సవాల భద్రతకు సంబంధించి,పోలీసు,మునిసిపల్ సంస్థ,అగ్ని మాపక శాఖ,నీటి పారుదల శాఖ,వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులు,సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తూ,శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు.అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమన్వయ సమావేశంలో ఏఏస్పీ చెన్నయ్య, తొర్రూర్,మహబూబాబాద్ ఆర్డీవోలు నరసింహా రావు, అలివేలు,డిఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారి మధుసూదనరాజు, జడ్పీ సీఈవో నర్మద,డిపిఓ హరిప్రసాద్,ఎక్సైజ్ అధికారి కిరణ్,ఆర్ అండ్ బీ ఈఈ భిమ్లానాయక్,ఐబీ ఈ ఈ సమ్మిరెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిదర్, మహబూబాబాద్, తొర్రూరు, మరిపెడ,డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు,రవీందర్, శాంతి కుమార్,వెంకటస్వామి,నరేష్ రెడ్డి,కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ మోహన్,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,పర్యవేక్షకులు భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కిసాన్ పరివార్ సంస్థ

**- సంస్థ అధినేత భూపాల్ నాయక్, సీఈఓ వివేక్**

**తొలి అక్షరం/మానుకోట,ఆగస్టు31:** ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించిన కిసాన్ పరివార్ లిమిటెడ్,పద్మజా చారిటబుల్ ట్రస్ట్ భూపాల్ నాయక్ టీంలో సీరోల్ మండల ఇన్చార్జ్ గా పని చేస్తున్న బానోతు విష్ణు నాయక్ కుమార్తె లవీనా బాయ్ శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖమ్మంలో చదువుతున్న నేపథ్యంలో 75 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన కిసాన్ పరివార్ సంస్థ నేతలు. భూపాల్ నాయక్,డాక్టర్ వివేక్ చేతుల మీదుగా అందివ్వడం జరిగింది.ఈ సంధర్భంగా భూపాల్ నాయక్ మాట్లాడుతూ... విద్యార్థులకు,





రైతులకు కిసాన్ పరివార్ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి పురోభివృద్ధికి మా సంస్థనుండి సహాయ సహకారాలు అందించేందుకు కిసాన్ పరివార్ సంస్థ ముందుంటుందని, భావి భారత పౌరులుగా విద్యార్థులను,యువతను తీర్చి దిద్దడమే మాలక్ష్యమని అన్నారు. ఆర్థిక సాయం అందించిన భూపాల్ నాయక్ కి వివేక్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ వారి సహాయానికి సర్వదా రుణపడి ఉంటానని విష్ణు నాయక్ అన్నారు.

## ఎమ్మెల్యేనీ కలిసిన ఎస్సై క్రాంతి కిరణ్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు31:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డిని,నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డిని పెద్దవంగర మండల నూతన ఎస్సై క్రాంతి కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విధులు నిర్వహించాలని సూచించారు.ఎలాంటి అవినీతి జరిగిన ఉపేక్షించేది లేదని అన్నారు.పార్టీలకు అతీతంగా పని చెయ్యాలని కోరారు.

## పర్వతగిరి ఎస్సైని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు31:**పర్వతగిరి నూతన ఎస్సై ని పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్ను కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు జిల్లా హరీష్,బూత్ కన్వీనర్ గోదారి యాకయ్య,ఎస్సి సెల్ అధ్యక్షుడు జిల్లా రాజబాబు,రాజు కుమార్,అరవింద్, రమేష్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా విద్యా శాఖ అధికారిని కలిసిన తపస్ బృందం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు31:**మానుకోట జిల్లా విద్యా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వి.రాజేశ్వర్ రావును తపస్ బృందం కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు, గుడిబోయిన గోపికృష్ణ, లునావత్,మాంజి, కందగట్ల వెంకటేశ్వర్లు, కొలిశెట్టి నాగేశ్వరరావు, జంపాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మేలే ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను తెలుసుకున్నా జున్ను కనుకయ్య

**తొలి అక్షరం/పర్వతగిరి,ఆగస్టు31:**పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో ఎమ్మేలే కేఆర్.నాగరాజు ఆదేశాల మేరకు జమాల్ పురం కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు జున్ను కనుకయ్య యాదవ్ గ్రామం లోని ఎస్సీ కాలనీలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కాలనీలో సైడ్ కాలువలు,సీసీ రోడ్ల నిర్మాణం,కరెంట్ పోల్స్ డిటిఆర్ గురించి వారు అడగడం జరిగింది. కాలనీ సందర్శనలో ఆయన మాట్లాడుతూ....ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా మన ఎమ్మేలే తక్షణమే పరిష్కరిస్తారని భరోసానిచ్చారు. ఉపాధ్యక్షులు జిల్లా హరీష్,మాజీ సర్పంచ్ జిల్లా రాములు,బూత్ కన్వీనర్ గోదారి యాకయ్య,బాల్లె రాజు,జిల్లా రాజబాబు,జిల్లా వెంకన్న, జిల్లా అనిల్,జిల్లా నర్సయ్య,జిల్లా కొమురయ్య,బిర్రు భాస్కర్,జిల్లా బాబు,లాదెల్ల ప్రశాంత్,జిల్లా రాజు, అల్వాల కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు ఆరోగ్య ప్రధాయిని స్వర్ణామృతపాషణ



తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు31:పిల్లలకు ఆరోగ్య ప్రధాయిని స్వర్ణామృతపాషణ అని జిల్లా వికాస తరంగిణి అధ్యక్షులు డాక్టర్ రాధకృష్ణ డాక్టర్ కే రాజేందర్ రెడ్డి అన్నారు.వికాస తరంగిణి తొర్రూర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం లో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి ఆశీస్సులతో తయారు చేయబడిన ఆయుర్వేద ఔషదం ను వరంగల్ వికాస తరంగిణి సహకారం తో ఈ ఔషదంను చిన్నారుల కు ఉచితంగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా వరంగల్ వికాస తరంగిణి భాద్యులు మాట్లాడుతూ....6నెలల వయసు నుండి 16 సం ల పిల్లల కు ఈ ఔషదం ను 12 నెలల పాటు ప్రతి మాసం లో పుష్యమి నక్షత్రం ఉన్న రోజున తమ పిల్లలకు వేయించడం వలన పిల్లలలో జ్ఞాపక శక్తి పెరుగుతుంది. చురుగ్గా ఉంటారని ఆర్టీజన్ పిల్లలకు ఆరోగ్య ప్రధాయిని గా ఎక్కువ గా ఉపయోగం అవుతుందని ఈ ఔషదంలోని దాతువులు రోగానిరోధక శక్తిని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భాధ్యు లు సుభాష్ రెడ్డి,డాక్టర్ కే యాదగిరి రెడ్డి,డాక్టర్ పి.కిరణ్ కుమార్,టీ.రవీంద్ర, ఇమ్మడి రాంబాబు,చలువాది సత్యనారాయణ, కృపాకర్ రాజు,వికాస తరంగిణి,తొర్రూర్ కో ఆర్డినేటర్ కుందూరు గీతా రెడ్డి,మంజుల,రేణుక,అనురాధ, అనసూయ, పద్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ మాస్టర్‌తో ఇక్కట్లు



తొలి అక్షరం/ నెల్లికుదురు, ఆగస్టు31: నెల్లికుదురు మండలం బంజర గ్రామా ల్లో విధులు నిర్వహిస్తున్న బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (బిపిఎం) తో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అగ్రామానికి చెంది సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మాజీ వార్డు సభ్యులు ఇరుగు అనిలు ఆరోపించారు. శనివారం మండల కేంద్రములో విలేకర్లతో మాట్లాడుతూ.... బంజర గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న బిపిఎం తమ వృత్తి పట్ల ఆ జాగ్రత్తతో నిర్లక్ష్యంతో సమయపాలన లేకుండా కొనసాగిస్తున్నారని గ్రామంలో ప్రజలకు తమ అవసరాల కొరకు ఎన్నిసార్లు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తకుండా మళ్లీ ఫోన్ చేయకుండా కఠినంగా వ్యవహరించడం జరుగుతున్నదని పెన్షన్ లో ఈజీఎస్ డబ్బుల కొరకు బంజర గ్రామం నుండి పక్క గ్రామ మైన సింగారం వెళ్ళి తీసుకోవాల్సి వస్తుందని ఆక్రమంలో వృద్ధు లు నడవలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి సమస్యల వల్ల ఫోన్ చేస్తే మానవత్వ దృక్పథంతో కాకుండా స్పందించలేక పోవడం శోచనీయమన్నారు.ఇలా ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న బీపీఎం ను తక్షణమే తొలగించి మరో బీపీఎ ం నియమించాలని సంబంధిత అధికారులను అయన కోరారు.

## ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించాలి

**- చెరువులు కుంటలలో నీరు కలుషితం కాకుండా చూడాలి - మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సిరికొండ విక్రం**

తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు31:జల వనరులు,చెరువుల నీరు కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులానే ప్రతిష్టించుకొని పూజించాలని మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్ పిలుపునిచ్చారు.వినాయక చవితిని పురస్కరించుకుని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన గణపతి విగ్రహాలను 9 రోజులు భక్తిశ్రద్ధలతో పూజించి ఆ తర్వాత నిమజ్జనం చేస్తూ ఉంటామని అన్నారు.దీనివల్ల జల వనరులు చెరువులు కాలుష్య బారిన పడి వృక్ష,జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు.సహజంగా మట్టితో చేసిన గణపతులను వినియోగిస్తే దుష్ప్రభావాలు పడకుండా ఉంటుందని పేర్కొన్నారు.అందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని కోరారు.తమతో పాటు తమ ఇరుగు పొరుగు కుటుంబంలోని సభ్యులందరూ కూడా మట్టి గణపతి విగ్రహాలు వినియోగించేలా అందరికీ ప్రేరేపించాలని కోరారు.




## కక్ష పూర్వకంగానే అంగన్వాడి టీచర్‌పై ఆరోపణలు

**- ఎగ్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కు అమ్ముతున్నారని పత్రికలో వచ్చిన ఆరోపణలు అవాస్తవం**

**- లబ్ధిదారులకు సవ్యంగానే చేరుతున్నాయి**

**- విచారణ అనంతరం డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి వెల్లడి**





తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, ఆగస్టు31: సుద్దవాగు తండా గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంపై పలు పత్రికలలో వచ్చిన వార్తలు అవాస్తవమని డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ (డిడబ్ల్యూఓ)రాంగోపాల్ రెడ్డి విచారణ అనంతరం విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుద్దవాగు తండా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టిక ఆహారంగా అందించే గుడ్లను పిల్లలకు ఇవ్వకుండా ఆయమ్మ ప్రమేయం లేకుండా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కు అమ్మేస్తున్నారని వచ్చిన వార్తలపై డిడబ్ల్యూఓ రామగోపాల్ రెడ్డి,సీడీపీఓ సరస్వతి లబ్ధిదారులను,విద్యార్థుల తల్లిదండ్రులను విచారణ చేసి రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఏదైనా ఉంటే మాకు తెలియపరచాలని ఎంక్వయిరీ చేసి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.గర్భిణీలకు, విద్యార్థులకు సవ్యంగానే ప్రభుత్వ లబ్ధి చేరుతున్నట్టు వారు తెలిపారు.కావాలనే కక్షపూరితంగా అబద్ధపు ఆరోపణలు చేస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని అంగన్వాడీ టీచర్ బేబీ అన్నారు.రెండు రోజులలో పత్రికల్లో చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించకుంటే స్థానిక స్టేషన్‌లో పిటీషన్ ఇస్తామని అంగన్వాడీ టీచర్ బేబీ మీడియాకు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ ఉదయశ్రీ,కాకరవాయి సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మి,మాజీ ఉపసర్పంచ్ మల్సూర్,బానోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్‌స్టాండ్‌లో బాధలేఎన్నో..

**- త్రాగు నీరు..మరుగు దొడ్ల సౌకర్యం లేక ప్రయాణికుల అవస్థలు**

**- సీఐటియు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు**



తొలిఅక్షరం/ నెల్లికుదురు,ఆగస్టు31: స్థానిక బస్ స్టాండ్లో త్రాగు నీరు మరుగు దొడ్ల సౌకర్యం లేక ప్రయాణికుల అవస్థలు పడుతున్నారని సీఐ టి యు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు అవేదన వ్యక్తం చేశారు.శనివారం స్థానిక బస్ స్టాండ్ ను సందర్శించి,ఉన్న సౌకర్యాలపై అర తీసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ సెంటర్లో మూత్రశాలలు వినియోగంలోకి తేవాలిని బస్టాండ్ సెంటర్లో మూత్రశాలలో నిరుపయోగంగా ఉండే ప్రజలకు ఉపయోగపడటం లేదని తక్షణమే నిధులు కేటాయించి ప్రభుత్వం నిర్మాణం చేపట్టాలని సిఐటియు మండల కార్యదర్శి ఇసంపేల్లి సైదులు అన్నారు.ప్రతినిత్యం ప్రయాణికులు విద్యార్థులు అనేక మంది ప్రజలు ప్రయాణం చేస్తున్నారని సెంటర్లో ఉండబడిన మూత్రశాలలు కురుస్తున్న వర్షాలకు శిధిలావస్థలో ఉండడం వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఇటీవల మండల సమస్యల పై అధికారుల తో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సమీక్ష సమావేశం లో స్థానిక బస్ స్టాండ్ లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న అసౌకర్యలపై ఎమ్యేల్యే దృష్టికి తీసుకెల్లటం జరిగిందని ఈసందర్భంగా గుర్తు చేశారు.వెంటనే ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మల శ్రీనివాస్,దండం పెల్లి సైదులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తిరుప్పావడసేవా

**- అన్నదాన కార్యక్రమాలు**





తొలి అక్షరం/ నర్సింహులపేట, ఆగస్టు31: నర్సింహులపేట గ్రామంలో ని ఇంద్రకీలాద్రి పర్వతం పై వెలిసిన శ్రీ వెంకటశ్వరస్వామి సమేత పద్మావతి, అలివేలు మంగమ్మల ఆలయంలో చివరి శ్రావణమాసంలో మొట్ట మొదటిసారిగా తిరుప్పావడ సేవా(అన్న కూటోత్సవం)కార్యక్రమం శ్రావణ మాసంలోని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యానిర్వహణాధి కారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ నందనాచార్యులు, రాంబాబు చార్యులు వేద మంత్రోచరణల మధ్య ప్రత్యేక పూజలు,అర్చనలు, అభిషేకాలు తీర్థ ప్రసాదాలు నిర్వహించారు.స్వామి వారికి చక్కెర పొంగిలి,దద్దోజనం,పులిహొరతో పాటు పలు రకాల తీర్థప్రసాదాలు తయారు చేసి స్వామి వారి మూలవిరాట్,అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పలు రకాల పూలమాలతో,తులసీ మాలలతో అలకరించి తిరుప్పావడ సేవా (అన్నకూటోత్సవం) కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవాదాయ ధర్మదాయ శాఖ మహబూబాబాద్ జిల్లా పరిశీలకురాలు నందనం కవిత,తహశీల్దార్ చప్పిడి నాగరాజు,నాయీ బ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు ఎరనాగి రమేష్,మండల గిర్దవరీ అఖిల్,భక్తులు, గ్రామస్థులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, ఆలయ సిబ్బంది పాటు పాల్గొన్నారు.అనంతరం శ్రావణమాసం మండలంలోని వివిధ గ్రామాల నుంచి స్వామివారి దర్శనం నూతన బండ్లు పూజలు తీర్థ ప్రసాదాలు ఉపయోగించుకున్నట్లు ప్రజలు తెలిపారు. చివరి శ్రావణమాసం సందర్భంగా ఆలయాలలో భక్తులు కిటకిటలాడారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు 7995074803**

**- జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్**



తొలి అక్షరం/మానుకోట,ఆగస్టు31:కలెక్టరేట్ మీనీ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్స్,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,సంబంధిత పోలీస్,ఇరిగేషన్, పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్,సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో (51) వరద ప్రభావిత సమస్యత్మక ప్రాంతాలను గుర్తించామని,ఆ చోట్లు,స్థానిక సంబంధిత సిబ్బంది గుర్తించిన ప్రదేశాలను చెరువులు,కుంటలు,వాగుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకుంటూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,జిల్లాలోని అధికారులు హెడ్ క్వార్టర్స్ మైంటైన్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803 ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కంట్రోల్ రూమ్ లో (24) గంటలు నాలుగు షిఫ్టులలో సిబ్బంది అందుబాటులో ఉంటారని,భారీ వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన ఈ నెంబర్లో సంప్రదించాలని కలెక్టర్ కోరారు.ప్రతినిత్యం ఇరిగేషన్,ఆర్ అండ్ బి, పోలీస్,రెవెన్యూ, పంచాయతీరాజ్,మున్సిపల్ అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి భారీ వర్షాల కారణంగా ఎలాంటి ఆస్తి, ప్రాణ,నష్టం జరగకుండా చూసుకోవాలని సూచించారు.

## కొత్త పెన్షన్ వద్దు..పాత పెన్షన్ ముద్దు

**- కేంద్రం ప్రకటించిన ఏకీకృత సర్వీస్ పెన్షన్ పథకంతో ఉద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది - టీపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్**



తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు31: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధాన్నాని అమలు పరచినట్లైతే ఉద్యోగులకు మేలు జరుగుతుందని టిపిటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ అభిప్రాయం వ్యక్తం చేశారు.శనివారం ఆయన తొలి అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ...కేంద్రం ఏక్రీకృత పెన్షన్ పథకం (యూపీఎస్) ప్రకటన సరికాదని,ఈ విధానం ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగులకు గౌరవం ఆర్థిక భద్రతకు భరోసానిచ్చే పథకం అని యునైటెడ్ పెన్షన్ స్కీం(యు పి ఎస్)ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్ణించారు. నిజంగా యునైటెడ్ పెన్షన్ స్కీం అంత గొప్పదా? పాత పెన్షన్ విధానం కన్నా మెరుగైనదే అని వివరంగా పరిశీలిస్తే యునైటెడ్ పెన్షన్ విధానం ఏ రకంగా చూసిన పాత పెన్షన్ విధానం కన్నా మెరుగైనదికాదు, అందుకనే కార్మిక ఉద్యోగ సంఘాలన్నీ ముక్తకంఠంగా యుపిఎస్ తిరస్కరిస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పాత పెన్షన్ విధానానికి జాతీయ పెన్షన్ విధానానికి యుని ఫైడ్ పెన్షన్ స్కీమ్ మధ్య మార్గంగా ఉంటుందని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగుల జీవితాలతోచెలగాటమాడుతుందని అందోళన వేలుబుచ్చారు.చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకుండా, 25సంవత్సరాల సర్వీస్పూర్తిచేసినఉద్యోగులకు 50 శాతం పెన్షన్ గ్యారెంటీ ఉంటుందని, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60శాతం పెన్షన్ ఇస్తామని వెల్లడించడం శోచనీయమని అన్నారు. యూపీఎస్ విధానం లోపుబూయిష్ఠంగా ఉందని,యుపిఎస్ అమలు ప్రకటనను ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగి వాటా నుండి ఒక్క రూపాయి కూడా చెల్లించకు ండా,యూపీఎస్ కాకుండా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆలోచించే పరిస్థితి ఉంటుందని, తద్వారా ఉద్యోగులకు వారి కుటుంబాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు.తెలంగాణలో సీపీఎస్ రద్దు కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోలో స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సీపీఎస్ ఉద్యోగులను వారి కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## తెలంగాణలో రెండ్రోజులు భారీ వర్షాలు

**- అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు - గత రెండు రోజుల నుంచి భారీగా వర్షాలు**

**- వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి - తాహసిల్దార్ పివి రామకృష్ణ,ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్,ఎస్సై కూచిపూడి జగదీష్**





తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, ఆగస్టు31: రెండు రోజుల పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయగుండంగా మారింది.దీంతో ఈరోజు,రేపు తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.రెండు రోజులు రాష్ట్రంలో రెడ్ అలర్ట్ ప్రకటించింది.ప్రస్తుతం బంగా ళాఖాతంలో వాయుగుండం కొనసాగుతుంది. నేడు తెల్లవారు జామున కళింగపట్నం,విశాఖపట్టణం, గోపాల్ పూర్ ప్రాంతాల్లో తీరందాటే అవకాశం ఉంది. ఈ క్రమంలో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.**అప్రమత్తమైన అధికార యంత్రాంగం:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.వరద నీరు రోడ్లపైకి చేరడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో,ఎమ్మార్వో,ఎస్సై లు సూచించారు.మండల పరిధిలోని బీరోలు వద్ద గల రహదారిని పరిశీలించారు. మేడిద పల్లి,సుబ్లేడు వాగు అవతల ఇవతల ట్రాక్టర్లు పెట్టి ప్రజలను అప్రమత్తం చేశారు.ఇప్పటికే వాగులు పొంగిపొర్లడంతో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు.

# పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమే

**- పదవి విరమణ పొందిన మద్ది కుమారస్వామి ఘనంగా సన్మానించారు**

**- చెన్నారావుపేట ఎంపీడీఓ శ్రీవాణి**




**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు31:** పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమే అని ఎంపీడీఓ శ్రీవాణి,నర్సంపేట ఏటిఓ చంద్రకళ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...1987 లో ఉద్యోగంలో అటెండర్ గా మద్ది కుమార స్వామి చేరినాడు 36 సంవత్సరాలుగా చెన్నారావు పేట ఎంపీడీఓ కార్యాలయంలో విధులు నిర్వహించి అంద రితోని మంచి మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ స్నేహశీలుడు సమయ పాలకుడు అని నిండు నూరేళ్ళ మంచి ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో మంచిగా ఉండాలని అన్నారు.అనంతరం ఎంపీడీఓ శ్రీవాణి,నర్సంపేట ఏటిఓ చంద్రకళ,ఎస్టిఓ చొక్కారావు, సూపరింటెండెంట్ అయిషా పర్వీన్,అటెండర్ గాపదవి విరమణ పొందిన కుమారస్వామి, స్వరూపరాణీ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుమారస్వామి కుమారుడు,కోడలు ప్రకాష్, మానస,ఎస్టిఓ సిబ్బంది సీనియర్ అకౌంటెంట్ సాగరిక, వాణి,నాగరాజు,జూనియర్ అకౌంటెంట్ నెక్కొండ అయ్యిమ్ ఎంపీడీవో సిబ్బంది టైపిస్ట్ రజిత, అటెండర్స్, నీల,వీరన్న,సారంగం,ఉపాధి హామీ పథకం సిబ్బంది టి ఏ సింగ్,సిఓ రజిత,ఎఫ్ఏ మోహన్, రాజయ్య, నర్సయ్య, మల్లయ్య,అరవింద్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలకు ప్రజలు దూరంగా ఉండాలి విద్యుత్‌తో జరభద్రం

**- విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బి.రవికుమార్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు31:** వానకాలంలో జాగ్రత్తలు వర్షం వచ్చిన సమయంలో విద్యుత్ స్తంభాలను తాకరాదు.నీటిలో పడిన విద్యుత్ వైర్ల జోలికి వెళ్లకూడదు.భవన నిర్మాణ పనులు చేసేటప్పుడు విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలి.తడి చేతులు, తడి బట్టలతో విద్యుత్ పరికరాలు ముట్టుకోవద్దు. మరమ్మతులు చేయవద్దు.పిల్లలకు అందేంత ఎత్తులో స్విచ్ బోర్డులు ఏర్పాటు చేయరాదు. వానకాలంలో వర్షాలు,ఈదురుగాలులకు ఎక్కువగా విద్యుత్ తీగలు పడిపోతుంటాయి.విద్యుత్ సరాఫరా అవుతున్న విషయం తెలియక తీగలు,స్తంభాలను పట్టుకొని మూగజీవాలతోపాటు ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం.పలు సందర్భాల్లో కిందికి వేలాడుతున్న తీగలు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి.వానకాలంలో వర్షాలు, ఈదురుగాలులకు ఎక్కువగా విద్యుత్ తీగలు పడిపోతుంటాయి.విద్యుత్ సరాఫరా అవుతున్న విషయం తెలియక తీగలు,స్తంభాలను పట్టుకొని మూగజీవాలతోపాటు ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం.పలు సందర్భాల్లో కిందికి వేలాడుతున్న తీగలు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి.ఎర్తింగ్ సరిగా లేకపోవడంతో ప్రమాదాలు గ్రామాలు,రైతుల పొలాల్లో ఉన్న విద్యుత్ స్తం భాలు,ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సరైన ఎర్తింగ్ లేకపోవడంతో ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉం టుంది. స్తంభాలు,ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినప్పుడు కాంట్రాక్టర్ సరైన లోతు గుంతలు తీయక పోవడం,నాణ్యమైన సామగ్రి వినియోగించకపోవ డం, ఎర్తింగ్ వైర్లకు ముడి పదార్థాలు సరైన మోతాదులో వినియోగించకపోవడంతో ఎర్తింగ్ వచ్చి అధికంగా ప్రమాదాలు జరుగుతుంటాయి. కొన్నిచోట్ల స్తంభాలకు సపోర్టుగా ఉన్న వైర్లకు సైతం విద్యుత్ సరఫరా అయి ఎన్నో మూగజీవాలు మృతిచెందుతున్నాయి.దీనికి కారణం ఎర్తింగ్ లోపమే అంటున్నారు అధికారులు. రైతులు ట్రాన్స్‌కో సిబ్బంది సూచనలు పాటించి తమ పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నాణ్యమైన ఎర్తింగ్ వైర్లు ఏర్పాటు చేసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎర్తింగ్ వైర్లు ఏర్పాటుకు ఏమైన ఇబ్బందులు ఉంటే ట్రాన్స్‌కో సిబ్బంది సహకారం తీసుకుంటే మంచిందని సూచిస్తున్నారు.**రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** విద్యుత్ స్తంభం నుంచి వ్యసాయ మోటరుకు మద్య దూరం ఎక్కవ దూరం ఉండకుండా చూసుకోవాలి. ఎక్కువ దూరం ఉంటే గాలులు వీచినప్పుడు వాటి మధ్య ఉండే సర్వీస్ వైరు వదులై మోటరుపై ప్రభావం చూపుతుంది.విద్యుత్ స్తంభం నుంచి మోటరుకు కరెంట్



నేరుగా సరఫరా కాకుండా మధ్యలో ఫ్యూజ్, బ్యాక్, స్టార్టర్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలివిద్యుత్ సరఫరాలో లోఓల్టేజీని దృష్టిలో ఉంచుకుని సరైన ఫ్యూజును వేయాలి.మోటర్ వద్ద ఫూజ్‌లు ఇండికేటర్ బల్బులు, స్టార్టర్‌ను ఒక చెక్కపై బిగించుకోవాలి. ఎట్టిపరిస్థిల్లో ఇనుప డబ్బాపై బిగించకూడదు.విద్యుత్ సరఫరాలో లోపం ఉంటే మెకానిక్‌తో మరమ్మతులు చేయించుకోవాలి.వర్షాలకు తెగిపడిన కరెంట్ తీగలకు, విరిగిన విద్యుత్ స్తంభాలకు విద్యుత్ సరఫరా అయితే వెంటన అధికారులకు తెలి యజేసి సరఫరా నిలిపి వేసేలా చర్యలుతీసు కోవాలి.**రైతులు అప్రమత్తంగా ఉండాలి:** వానకాలంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. విద్యుత్ వైర్లు తెగిపడినా,నేలపై వాలిన ఎలాంటి మరమ్మతులు చేయరాదు.వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలి.వ్యవసాయ బోర్లకు ఏదైనా పాత సర్వీస్ వైర్లు ఉంటే మార్చుకోవాలి.రైతులు మోటర్ల వద్దకు వెళ్లినప్పుడు అప్రమత్తంగా ఉండాలి.**పొలాల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలి:** వర్షాలు కురుస్తున్నందున రైతులు జాగ్రత్తగా ఉండాలి. ప్రస్తుతం వరినాట్లు పనులు కొనసాగుతున్నాయి. రైతులు వ్య వసాయ బావులు, బోర్ల వద్ద కరెంట్ మోటర్లను తడిసిన చేతులతో ముట్టుకోరాదు. వర్షాని కి తడిసిన విద్యుత్ స్తంభాలను గోడలను తాకరాదు.దీంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తిరుమలాయపాలెం మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బి రవికుమార్ తెలిపారు.

# తహాశీల్దార్ తేల్ల శ్రీనివాసరావు పదవి విరమణ సన్మానోత్సవ



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు31:**మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండల తాహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న టువంటి తేళ్ల శ్రీనివాసరావు పదవి విరమణ కార్యక్రమం శనివారం బాలాజీ ఫంక్షన్ హాల్ లో అధికారులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తేళ్ల శ్రీనివాస రావు గత 35 సంవత్సరాలుగా రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఉత్తమమైన సేవలు



అందించి ఎందరికో మార్గదర్శకంగా నిలిచారన్నారు.తను ఎక్కడ పని చేసినా కూడా అందరి మనసులను గెలుచుకున్నారు. ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు.అలాగే దంతాలపల్లిలో తాహసిల్దారుగా కూడా విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతూ విధి నిర్వహణలో విశేషమైన కృషి చేశారు.తనతో పనిచేసిన అధికారులు,సిబ్బంది ఎవరైనా కూడా వారి మనసులలో మంచి స్థానం సంపాదించుకున్నారు.పదవీ విరమణ పొందుతున్న తేళ్ల శ్రీనివాసరావు కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు,వివిధ మండలాల తహసీల్దార్ లు,రాజకీయ నాయకులు,దంతాలపల్లి రెవిన్యూ అధికారులు,డిప్యూటీ తాహసీల్దార్ శ్రీలత, ఆర్ఐ నజీముద్దీన్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లుకి మద్దతు తెలిపిన చల్లా

**- కాటారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్స్ మిత్రులు చేస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపిన బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి - డ్రైవర్ మిత్రులకు అండగ, మద్దతుగా ధర్నా కార్యక్రమంలో రోడ్డు మీద బైటయించి, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన చల్లా...**

**- అదే విధంగా ఆటో యూనియన్ సభ్యులకు షర్ట్స్ పంపిణి చేసిన చల్లా....**



**తొలి అక్షరం/కాటారం,ఆగస్టు31:**ఆటోలో గుర్తు తెలియని మహిళా వచ్చి కూర్చొని సారా పట్టుకోని ప్రయాణం చేస్తుండగా, ఆ మహిళ పై అనుమానం వచ్చి వెంటనే ఎక్సైజ్, అబ్కారి వారికీ ఇన్ఫర్మేషన్ ఇచ్చిన తర్వాత కూడా ఆ ఆటోని పట్టుకోని ఆటో సీజ్ చేసి, ఆటో డ్రైవర్ మీద అక్రమంగా కేసు బనాయించారు. ఈ విషయం తెలుసుకున్న చల్లా నారాయణ రెడ్డి వెంటనే ఎస్పీ డిప్యూటీ కమీషనర్ మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ....మంత్రి అడుగుజాడల్లో ఎక్సైజ్ సిఐ అత్యుత్సాహం ప్రదర్శించి కేసు బనాయించారు. ఎక్సైజ్ సిఐ ణి వెంటనే సస్పెండ్ చేయాలనీ బీజేపీ పార్టీ పక్షాన కోరు తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు 420 ఉచిత హామీలు ఇచ్చి గద్దెనెక్కి కూర్చున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటో డ్రైవర్లకు తగిన మూల్యం నెల నెల అందిస్తామని అబద్దపు హామీలు ఇచ్చి ఇప్పుడు వాళ్ళ పొట్ట కొడుతున్నారు.ఎన్నికల ముందు మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే గా ప్రాతినిత్యం వహిస్తున్న ప్రస్తుత మంత్రి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు ఎన్నికలకు ముందు ఆటో డ్రైవర్లకు వారి పేదరికాన్ని ఆసరగా చేసుకొని బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణి చేసి, గెలిచినా తర్వాత మొకం చాటేస్తున్నారు. మంథనిలో పదవిని అడ్డం పెట్టుకొని ఇద్దరు అన్నాతమ్ముళ్లు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారు.అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ప్రజల మన్ననలు పొందే విధంగా ఉండాలి తప్పా, ప్రజలను బెదిరించే విధంగా కాదు. కనువిప్పు తెచ్చుకొని తెలంగాణ ప్రజలకు, మంథని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని బీజేపీ పార్టీ పక్షాన కాంగ్రెస్‌ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మంథని బీజేపీ పార్టీ కన్వీనర్ మల్క మోహన్ రావు బీజేపీ మండల అధ్యక్షులు బండం మల్లా రెడ్డి ఫిల్మ్ ఛాంబర్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి,మాజీ అధ్యక్షులు సంపత్ రెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, చీర్ల బాపు రెడ్డి, చల్లా మోహన్ రెడ్డి,డోలి అర్జయ్య, బండి రమేష్, వేణు నాయక్, లాకు నాయక్ బీజేపీ నాయకులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీ కొట్టన ఘటనలో మహిళకు గాయాలు



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు31:** దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామం ఫంక్షన్ హాల్లో పనికోసం వెళ్లి పనిచేసుకొని తిరిగి చారి తండకు నడిచి వెళు తున్నా క్రమంలో బీరిశెట్టిగూడెం గ్రామ శివారు,వెంచర్ దగ్గర కి చేరుకునేసరికి ఖమ్మం నుంచి వచ్చే ధరవత్ అర్జున్ తొర్రూర్ కి చెందిన ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది.పాదాచరి జాటోత్ విజయ, వయసు 40 సంవత్సరాలు కు తలకు ఎడమ చేయికి గాయాలు కాగా,బైక్ వెనక కూర్చున్న వ్యక్తికి కూడా గాయాలైనవి.వీరిని 108 అందుబాటులో లేనందున, ఎస్సై పీ.రాజు దంతాలపల్లి,పోలీసు వాహనంలో తొర్రూర్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

## భారీ వర్షంతో..పోలీసుల హై అలర్ట్



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు31:** తుపాను నేపథ్యంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు ప్రమాదాలు జరగకుండా అప్రమతమైన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది.మహబూబాబాద్,తొర్రూరు ప్రధాన రహదారై న రావిరాల స్టేజీ వద్ద కోమటి కుంట మత్తడి పోస్తున్న నేపథ్యంలో వాగు పొంగి పొర్లుతున్న విషయం తెలుసుకొని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు అప్రమత మై ప్రధాన రహదారిపై వచ్చే వాహనదారులకు ఎలాంటి ప్రమాద సంఘటనలు జరగకుండా వర్షంలో తడుస్తూనే ప్రయాణికుల వాహనదారులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు షేక్ చందు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు31:** తిరుమలాయ పాలెం మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు షేక్ చందు అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని,తడిచిన చేతులతో కరెంట్ స్విచ్ బోర్డులను,కరెంట్ స్తంబాలను తాకవద్దన్నారు. రాబోయే 3రోజులు కూడ భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పొంగి పొర్లుతున్న చెరువులను,వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని,సెల్ఫీల పేరిట ప్రమాదం కొని తెచ్చుకోవద్దని రైతులు బోరు బావులు చెరువుల వద్ద వున్న మోటార్లు స్విచ్ బోర్డులను విద్యుత్ స్ధంబాలు తాకవద్దని, చిన్నపిల్లలను వర్షంలో బయటకు పంపవద్దని ఆయన తెలిపారు.

## మున్సిపల్ సిబ్బందికి హెల్త్ క్యాంపు నిర్వహించిన చైర్‌పర్సన్

**తొలి అక్షరం/మంథని,ఆగస్టు31:**మున్సిపల్ సిబ్బంది కోసం మంథని మున్సిపల్ కార్యాలయంలో శనివారం గద్దెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి మాట్లాడుతూ గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజన్, శివానిలతో మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. టీబి సస్పెక్టెడ్ కేసెస్ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ సిబ్బందికి జ్వరం డెంగ్యూ, షుగర్,బీపీ మొదలు వ్యాధుల పరీక్షలునిర్వహించి మందులు అందజేశామన్నారు. కమిషనర్ గుట్టల మల్లికార్జున్, సిహెచ్ఓ స్వరూప, హెచ్ఈఓ శ్రీనివాస్, సూపర్వైజర్ సరస్వతి, వరలక్ష్మి, ఏఎన్ఎం స్వప్న ఆశ వర్కర్స్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన మున్సిపల్ సిబ్బందికి పాలకవర్గానికి కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

